అర్హులకు పథకాలు దక్కలేదని డీటీకి వినతి

డీటీ సత్యనారాయణకు వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

మునగాల, జనవరి 27 : భూములు, ఇండ్లు, ఉద్యోగాలు ఉన్నవారికే ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలు ఇచ్చారని, అర్హులకు పథకాలు దక్కలేదని ఆరోపిస్తూ మండల పరిధిలోని తాడువాయి గ్రామస్తులు సోమవారం డిప్యూటీ తాసీల్దార్ సత్యనారాయణ, ఎంపీఓ దార శ్రీనివాస్‌కు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ సంక్షేమ పథకాల ఎంపికలో అవకతవకలు జరిగాయన్నారు. ముందు గ్రామ సభలో చదివినప్పుడు జాబితాలో పేర్లుండి తరువాత కనుమరుగయ్యాయని, అధికార పార్టీ నాయకులు కావాలనే అర్హుల పేర్లు తొలగింప జేశారని ఆరోపించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పార్టీల కతీతంగా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, వీరన్న, శివ, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ యంగ్ చైల్డ్ ఆర్ట్ కాంపిటీషన్‌కు గురుకుల విద్యార్థి

చిలుకూరు, జనవరి 27 : ఇంటర్నేషనల్ యంగ్ అండ్ చైల్డ్ ఆర్ట్ కాంపిటీషన్ -2025 అవార్డుకు మండల పరిధిలోని నారాయణపురం గ్రామ పరిధిలో గల ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి చెడపంగు సాయినవీన్ ఎంపికైనట్లుగా పాఠశాల ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను ది జౌల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయిలో గతేడాది డిసెంబర్‌లో నిర్వహించిన కలరింగ్ పోటీల్లో అండర్ 13-17 విభాగంలో జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికైనట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ విద్యార్థికి వచ్చే నెలలో భువనేశ్వర్‌లో అవార్డు ఇవ్వనున్నట్లుగా చెప్పారు. ప్రిన్సిపాల్‌తో పాటు ఆర్ట్ టీచర్ డాక్టర్ నాగరాజు విద్యార్థినిని సోమవారం అభినందించారు.

అర్హులకే సంక్షేమ పథకాలు అందాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వెబెక్స్‌లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జనవరి 27 : ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో తప్పులు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిజమైన అర్హులనే ఎంపిక చేసి పథకాలు అందించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం అన్ని శాఖల అధికారులతో వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత కార్డుల కోసం సోషల్ ఎకామిక్ సర్వే, మీసేవ, ప్రజాపాలనలో తీసుకున్న దరకాస్తులను పరిశీలించాలన్నారు. ఉద్యోగులు, ఆదాయం పన్ను చెల్లింపు దారుల దరఖాస్తులను తిరస్కరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు సైతం ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే అందించాలని ఇద్దరికి మంజూరు చేయొద్దన్నారు. అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, దరఖాస్తు చేసుకోనివారుంటే ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రంలో చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ అందుతాయని చెప్పారు. అధికారులు ఒక టీమ్‌గా ఏర్పడి అర్హుల ఎంపికలో ఐకమత్యంతో వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీఓ అప్పారావు, డీఈఓ అశోక్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 93 దరఖాస్తులు

ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన హాజరై మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 93 మంది సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. వాటిని ఆయా శాఖల అధికారులు పరిశీలించాలన్నారు. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, మార్చి 5 నుంచి 25 వరకు జరిగే థియరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల కోసం జిల్లావ్యాప్తంగా 44 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వారి శాఖల పరిధిలో ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీఓ అప్పారావు, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డీఎం బాపూజి, సీపీఓ కిషన్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

- బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడటౌన్, జనవరి 27 : బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. అనంతగిరి మండలం చనుపల్లిలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామాల్లో చర్చలు పెట్టాలని సూచించారు. ప్రజలు, రైతులు, యువత అందరికి అర్థమయ్యేలా వివరించాలని చెప్పారు. అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు అపసోపాలు పడుతుందని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడాను రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు నల్ల భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు అప్జల్, సత్యనారాయణ, హనుమంతరావు, వెంకటప్పయ్య, బోసు, పూర్ణ చందర్, భిక్షం, అన్ని గ్రామాల గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకన్నకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మోతె : సీనియర్ బీఆర్ఎస్ నేత, కండక్టర్ వెంకన్న కుమారుడు మధుబాబు గుండెపోటుతో మరణించాడు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సోమవారం మండల పరిధిలోని నేరడవాయి గ్రామానికి వెళ్లి మధుబాబు చిత్రపటానికి నివాళులర్పించి వెంకన్న దంపతులను ఓదార్చారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వర్‌రావు, శ్రీధర్‌రెడ్డి, హనుమాన్‌చారి, కుక్క భిక్షం, సతీశ్, బొజ్జ నాయక్, సర్వనాయక్, ఎల్. శ్రీను, గోవర్ధన్, నాయకులున్నారు.

మద్దిరాల : ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్

నూతనకల్ : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య

హుజూర్‌నగర్ రూరల్ : మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి

- హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి

ఒంటెద్దు నర్సింహారెడ్డి

నేరేడుచర్ల, జనవరి 27 : నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో కోరారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరిధాన్యానికి బోనస్, కౌలు రైతులకు ఆర్థికసాయం వంటి సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచి రైతులను దగా చేస్తున్న రేవంత్ ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహాధర్నాలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలనరి ఆయన పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొనాలి : రజాక్

మద్దిరాల : నల్లగొండ జిల్లా కేంద్రంలో నేడు జరిగే బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు మండలంలోని రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జెంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్డాణం మధుసూదన్, మారెల్లి యాకయ్య, దామెర్ల వెంకన్న, బద్దం సంజీవరెడ్డి, మల్లాల నర్సయ్య, బీఎస్ ముదిరాజ్, భూతం మల్లయ్య, రావుల సైదులు ఉన్నారు.

రైతులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా : మల్లయ్య

నూతనకల్ : రైతులను నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పిలుపు మేరకు నిర్వహిస్తున్న రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి బత్తుల సాయిల్, నాయకులు గాడ్డుల లింగరాజు, బత్తుల విద్యాసాగర్, మొగలు వెంకన్న, బత్తుల విజయ్‌కుమార్, ఉప్పుల వీరుయాదవ్, వీరమళ్ల యాదగిరి, సంగినేని సురేందర్, మూరగుండ్ల సైదులు ఉన్నారు.

రైతులు తరలి రావాలి : అంజిరెడ్డి

పాలకవీడు : నల్గొండ పట్టణంలో నేడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు మహధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, అబద్ధాల సీఎం రేవంత్‌రెడ్డి కుట్రలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధర్నాలో పాల్గొననున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవి నాయక్, మండల నాయకులు సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, సతీశ్, పసుపులేటి సైదులు, నాగయ్య, భిక్షం పాల్గొన్నారు.

'కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకే మహాధర్నా'

గరిడేపల్లి : రైతులకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగట్టేందుకే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుందన్నారు. మహా ధర్నాకు గరిడేపల్లి మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

హుజూర్‌నగర్ రూరల్ : రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు కొప్పుల సైదిరెడ్డి కోరారు. మండల పరిదిలోని అమరవరం గ్రామంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులున్నారు.

రైతుల పక్షాన పోరాడేందుకే మహాధర్నా : సోమేశ్‌గౌడ్

అర్వపలి : కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండకట్టేందుకు, రైతుల పక్షాన పోరాడేందుకు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో నేడు జరిగే మహాధర్నాకు రైతులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు.

వ్యాసరచన పోటీల్లో కోదాడ విద్యార్థినికి ప్రథమ స్థానం

విద్యార్థిని రేఖశ్రీని అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

కోదాడ రూరల్, జనవరి 27 : అంతర్జాతీయ వ్యాసరచన పోటీల్లో కోదాడ పట్టణ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని రేఖశ్రీకి ప్రథమ స్థానం వచ్చినట్లు హెచ్ఎం డి.మార్కండేయ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిని అభినందించి మాట్లాడారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గడ్డుగ్గాయి, కెనడా ఆన్‌లైన్ పత్రికలు సంయుక్తంగా మోబైల్ వాడకం అనే అంశంపై విద్యార్థులకు ఈనెల 9, 10 తేదీల్లో ఆన్‌లైన్‌లో వ్యాస రచన, కథారచన పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. వ్యాస రచన పోటీల్లో రాష్ట్రం నుంచి పట్టణ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన తాళ్లూరి రేఖశ్రీ ప్రథమ స్థానం సాధించగా, అదే పాఠశాలకు చెందిన ఎండీ ఆసిఫాకు కథారచనలో తృతీయ స్థానం లభించినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు పాల్గొన్న ఎస్కే ఫాతిమా, గుంజ వెన్నెల, ఆత్మకూర అమూల్యకు పోత్సాహక బహుమతులు, సర్టిఫికెట్స్ అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబ్రహ్మచారి, చిన్నప్ప, జానకీరామ్, బుడుగుల సైదులు, దేవరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, ముక్తర్, ఆశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : ఎంపీడీఓ

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్

మునగాల, జనవరి 27 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. శుభ్రతతో మెనూ ప్రకారం రుచికరమైన భోజనాలను అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ఎంపీఓ దార శ్రీనివాస్ ఉన్నారు.

ప్రశంసా పత్రాల గ్రహీతలకు సన్మానం

నేరేడుచర్లలో అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నడిగూడెంలో పశు వైద్యాధికారి అఖిలను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేరేడుచర్ల, జనవరి 27: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవకులుగా కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్న తాసీల్దార్ సురిగి సైదులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చిక్కుల్ల నర్సయ్యను హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ సోమవారం సన్మానించారు. విధుల పట్ల అంకితభావానికి నిదర్శనంగా ఈ అవార్డులు పొందినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ పిచ్చిరెడ్డి, సామాజిక కార్యకర్త నాగార్జున, హేమ్లానాయక్, రాంరెడ్డి, దీప్లానాయక్ పాల్గొన్నారు.

పశువైద్యాధికారి అఖిలకు సన్మానం

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన పశు వైద్యాధికారి అఖిల గణతంత్ర దినోత్సవంలో ప్రశంసా పత్రం పొందిన సందర్భంగా సోమవారం మండల బీఆర్ఎస్ నాయకులు ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్, కాసాని సతీశ్, మేకల గంగరాజు, దున్నా రవి, జలీల్, బడే సాహెబ్, దున్నా ప్రవీణ్, సైదులు, అభి పాల్గొన్నారు.

అయ్యా.. నాకు పింఛన్ ఇప్పించండి!

లక్కమల్ల ఆరోగ్యమ్మ

గరిడేపల్లి, జనవరి 27 : మండలంలోని వెలిదండ గ్రామానికి చెందిన లక్కమల్ల ఆరోగ్యమ్మకు 80 సంవత్సరాలు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణ వద్దకు వచ్చి అయ్యా నాకు పింఛన్ ఇప్పించండి అని స్థానిక నాయకులను వేడుకోవడం అక్కడున్న వారిని కలచివేసింది. గంటల తరబడి ఎండలో వేచి ఉండి అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరినీ అడుగుతుండడంతో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు నచ్చజెప్పి ఇంటికి పంపారు. వృద్ధురాలికి రెండు కాళ్లు పనిచేయవు, భర్త, పిల్లలు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా జీవిస్తున్నది. గ్రామస్తులు అడపాదడపా ఆమెకు ఆహారం అందిస్తుంటారు. ప్రభుత్వం నుంచి ఆమెకు ఎలాంటి పింఛన్ రావడం లేదని, ఆమెకు సెంటు భూమి కూడా లేదని, అధికారులు స్పందించి వృద్ధురాలికి పింఛన్ ఇప్పించాలని స్థానికులు కోరుతున్నారు.

పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడిగా మురళి

పద్మశాలీ సంఘం నూతన కమిటీ సభ్యులు

తిరుమలగిరి, జనవరి 27 : పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడిగా చింతకింది మురళితో పాటు కమిటీ సభ్యులను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు రాంప్రభు వారిని సన్మానించి మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది పద్మశాలీలున్నారని అయినా కూడా రాజకీయంగా వెనుకబడే ఉన్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో పద్మశాలీలు తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్వరం అభిలాశ్, ఏలె అంజయ్య, గజ్జెల ఉపేందర్, తుమ్మ విజయ్, రచ్చ నవీన్, మిర్యాల యాదగిరి, మెట్టు సాయి, చింతకింది వీరస్వామి, రాపోలు సత్యనారాయణ, అక్కల రమేశ్, పొన్నం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటరమణ

నేరేడుచర్ల, జనవరి 27 : ప్రభుత్వ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని పట్టణ ప్రభుత్వ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ అన్నారు. ఇంటర్ ఎడ్యుకేషన్ అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా సోమవారం ఆయన స్థానిక జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం మధు, అధ్యాపకులు సైదులు, ప్రణతి, నరసింహారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి : ఎంఈఓ

పాఠశాలను పరిశీలిస్తున్న ఎంఈఓ ఛత్రూనాయక్

గరిడేపల్లి, జనవరి 27 : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అర్థమయ్యేలా సులభతరంగా నాణ్యమైన విద్యను బోధించాలని ఎంఈఓ ఛత్రూనాయక్ అన్నారు. మండలంలోని గుండ్లమిట్ట ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన పరిశీలించి విద్యార్థుల నైపుణ్యతను పరిశీలించారు. ఇంగ్లీశ్ భోదన అర్థమయ్యేలా చేయాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. అపార్ రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.హైమావతి, రవి, నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాల అవగాహన కల్పించాలి : ఎస్ఐ

హుజూర్‌నగర్, జనవరి 27 : బ్యాంకు అధికారులు ప్రజలు, వినియోగదారులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని ఎస్ఐ ముత్తయ్య అన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. బ్యాంకుల ఆవరణలో సైబర్ మోసాల గురించి తెలిపే విధంగా ప్లెక్సీలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కువ మొత్తంలో డబ్బు తీసుకునే వారికి భద్రత కల్పించే విధంగా సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఇందిరాచౌక్‌లో రోడ్డు భద్రతపై వాహనాదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

తుంగతుర్తి, జనవరి 27 : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందంతో సోమవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, కానిస్టేబుల్స్ రాంబాబు, సాయికుమార్, హాంగార్డు కటకం రవి, ప్రసాద్, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య గురులింగం, కృష్ణ, నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం నియోజవర్గ అధ్యక్షుడిగా పవన్

కోదాడ రూరల్, జనవరి 27 : బీసీ సంక్షేమ అనుబంధ విద్యార్థి సంఘం నియోజవర్గ అధ్యక్షుడిగా బొడ్డుపల్లి పవన్‌ను నియమిస్తూ సోమవారం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్‌నాయుడు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న హైదరాబాద్ ఇందిరా పార్కులో బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బుర్ర వంశీ, చెడపంగు నరేశ్, ధరావత్ సిద్ధు పాల్గొన్నారు.

పవన్‌కు నియామక పత్రం అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు సంపత్

తల్లిదండ్రులు మందలించారని విద్యార్థి ఆత్మహత్య

వెంకటేశ్వర్లుగౌడ్ (ఫైల్)

చింతలపాలెం, జనవరి 27 : మండల పరిధిలోని వెల్లటూరు గ్రామంలో తల్లిదండ్రులు మందలించడంతో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన గోసుల హనుమంతు కుమారుడు వెంకటేశ్వర్లుగౌడ్ (18) ఖమ్మంలోని ఓ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్నాడు. సంక్రాంతి పండుగ సెలవుల్లో ఇంటికి వచ్చినప్పుడు ఈ నెల 20వ తేదీన సరిగా చదవడం లేదని, మార్కులు తక్కువగా వస్తున్నాయని తల్లిదండ్రులు వెంకటేశ్వర్లును మందలించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన విద్యార్థి అదే రోజు రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి పురుగుల మందు తాగాడు. మొదట చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి మేనత్త గాజుల సైదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కోదాడ రూరల్, జనవరి 27 : పట్టణ పరిధిలోని చెరువు కట్ట బజారులో ఉరి వేసుకుని సోమవారం వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. చెరువు కట్టకు చెందిన సీహెచ్ భూపతి రాజు(24) కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వ్యక్తిగత కారణాలతో సోమవారం ఇంట్లో ఎవ్వరు లేని సమయం చూసి డబుల్ కాట్‌బెడ్ కోడుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య గుణవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

వ్యభిచార గృహంపై దాడి

కోదాడ రూరల్, జనవరి 27 : పట్టణ పరిధిలోని కట్టకొమ్ముగూడెంలోని ఉత్తమ్‌పద్మావతి కాలనీలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పట్టణ పోలీసులు సోమవారం దాడులు చేసి నిర్వాహకులను అరెస్టు చేశారు. దాడుల్లో విటులు లేరని, ఓ మహిళ మాత్రమే